


కృష్ణాతరంగ్ లో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
విద్యార్థుల జానపద నృత్య ప్రదర్శన -2017



బహుమతి పొందిన విజేతలను అభినందిస్తున్న
కళాశాల అధ్యాపక బృందం - 2017

Scanned with CamScanner

Youth festival Krishna Tarang

Avanigadda,
06/12/17.

కృష్ణా విశ్వవిద్యాలయం ప్రతియేటా నిర్వహించినట్లు ఈ ఏడాదికూడా కృష్ణాతరంగాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు నిర్వహించింది. విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రైవేట్ మరియు ఎయిడెడ్ కళాశాలలన్నీ పాల్గొన్నాయి. 03/12/17 నుండి 05/12/17 వరకూ జరిగిన ఈ పోటీల్లో అవనిగడ్డ, [illegible] డిగ్రీ కళాశాల విద్యార్థులకు జానపదనృత్య విభాగంలో ప్రథమ బహుమతి పొందారు.



అమరావతి | బుధవారం | డిసెంబర్ | 6 | 2017 సాక్షి

06/12/17 - SAKSHI

# ఆనంద తరంగాలు

## ఉత్సాహంగా కృష్ణాతరంగ్-2017

గుణదల: ఆట..మాట..పాట..నటన..సృజన..అన్నీ ఒకే చోట. బుడబుక్కల వారమంటూ భేష్ అనిపించారు. జానపద నృత్యాలతో ఉర్రూతలూగించారు. నటనకు నవభాష్యం చెప్పారు. ప్రతిభా పోటీల్లో సృజనకు పదును పెట్టారు. ఇలా పలు అంశాల్లో కేక పుట్టించారు. కృష్ణాతరంగ్ పేరిట ఆంధ్ర లయోలా కళాశాలలో జరుగుతున్న యువజనోత్సవాలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. సాంస్కృతిక అంశాల పోటీల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. గ్రూప్ డ్యాన్స్, ఒన్ యాక్ట్ ప్లే, క్విజ్, డిబేట్, ఫోక్ డాన్స్, వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. మానవులంతా ఒక్కటే అనే నినాదంతో ప్రదర్శించిన గ్రూప్ డ్యాన్స్ ఆలోచింపజేసింది. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు-పాశ్చాత్య సంస్కృతి అంశం పై డిబెట్ జరిగింది. సాయంత్రం ఫోక్ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు జాతుల జీవన విధానాలను వివరిస్తూ ప్రదర్శించిన జానపద నృత్యాలు అలరించాయి. అంతరించి పోతున్న బుడబుక్కల సంస్కృతిని ప్రతిబింబిస్తూ చేసి నృత్యాలు ఆకట్టుకున్నాయి. గుజరాతి సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు ప్రదర్శించిన కోలాట నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కృష్ణా యూనివర్సిటీ అధ్యాపకులు, లయోల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.బుధవారం మధ్యాహ్నంతో ఈ కార్యక్రమం ముగియనుంది. ముగింపు అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.



జానపద నృత్యం



...నాటకంలోని ఓ సన్నివేశం



రాజస్థానీ సంప్రదాయ కోలాటం

Scanned with CamScanner